సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్ .బి .ఎస్ మార్గ్, ముంబాయి-400001
ఫోన్ :91 22 2266 0502/ ఫ్యాక్స్ :91 22 2266 0358

భారతీయ రిజర్వు బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

తేది: 27/03/2023

**వ్యాపారి సహకారి బ్యాంక్ మర్యాదిత్, షోలాపూర్ (మహారాష్ట్ర) పై భారతీయ రిజర్వు బ్యాంకు ద్వారా ద్రవ్య జరిమానా విధింపు**

భారతీయ రిజర్వు బ్యాంకు (RBI) మార్చి 24, 2023 నాటి ఆదేశం ద్వారా, వ్యాపారి సహకారి బ్యాంక్ మర్యాదిత్, షోలాపూర్ (మహారాష్ట్ర) (ది బ్యాంకు) పై ₹2.00 రెండు లక్షలు (రూ. రెండు లక్షలు మాత్రమే) జరిమానా విధించింది. నగర సహకార బ్యాంకులకు ఆర్‌బిఐ జారీ చేసిన ఎక్స్‌పోజర్ నిబంధనలు మరియు చట్టబద్ధమైన/ఇతర పరిమితులు-UCBలు మరియు బోర్డు అఫ్ డైరెక్టర్స్-UCBల ఆదేశాల ఉల్లంఘనకు పై జరీమానా విధించడం జరిగింది. ఆర్‌బిఐ జారీ చేసిన పైన పేర్కొన్న ఆదేశాలను పాటించడంలో బ్యాంక్ వైఫల్యాన్ని పరిగణనలోకి తీసుకొంటూ, బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 లోని సెక్షన్ 46(4) (i) మరియు సెక్షన్ 56 తో కలిపి, సెక్షన్ 47A (1)(c) లోని అధికారాలను వినియోగించుకొని ఈ జరిమానా విధించబడింది.

ఈ చర్య నియంత్రణ అనుపాలనల లోపాలపై ఆధారపడి తీసుకున్నదే తప్ప, బ్యాంక్ తన వినియోగదారులతో కుదుర్చుకున్న ఏదైనా లావాదేవీ లేదా ఒప్పందం యొక్క చెల్లుబాటుపై వ్యక్తీకరించే అభిప్రాయంగా ఉద్దేశించబడలేదు.

**నేపధ్యము**

మార్చి 31, 2021 నాటి ఆర్థిక స్థితి ఆధారంగా బ్యాంక్ యొక్క తనిఖీ నివేదికలో, బ్యాంక్ (i) అనుమతించదగిన పరిమితి కంటే ఎక్కువగా విరాళాలు ఇచ్చిందని మరియు (ii) నిబంధనలకు విరుద్ధంగా డైరెక్టర్ సంబంధిత రుణాలను మంజూరు చేసిందని వెల్లడైంది. దీని ఆధారంగా, ఆదేశాలను పాటించనందుకు జరిమానా ఎందుకు విధించకూడదో కారణం చూపాలని కోరుతూ బ్యాంకుకు నోటీసు జారీ చేయబడింది.

బ్యాంక్ యొక్క ప్రత్యుత్తరం, మౌఖిక సమర్పణలను మరియు వ్యక్తిగత విచారణ లోని అంశాలను పరిగణలోకి తీసుకున్న తరువాత, ఈ విషయంలో బ్యాంకు ద్వారా ఆర్‌బిఐ ఆదేశాల ఉల్లంఘన వాస్తవమని మరియు జరిమానా విధించదగినదిగా, భారతీయ రిజర్వు బ్యాంకు నిర్ధారణకు వచ్చింది.

**(యోగేష్ దయాల్)**
చీఫ్ జనరల్ మేనేజర్

**పత్రికా ప్రకటన: 2022-2023/1924**